

అక్కన్నపేటలలో పార్టీలో చేరుతున్న ఆయా పార్టీల నాయకులు



అక్కన్నపేటలో మెదక్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

# రాష్ట్రానికి మళ్లీ సీఎంగా కేసీఆరే

- బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ ఖాయం
- ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు
- రైతులపై విషం కక్కుతున్న కాంగ్రెస్
- ఎన్నికల ప్రచారంలో మెదక్ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట/ రామాయంపేట రూరల్, అక్టోబర్ 30: మీ ఆడబిడ్డను.. మీ ముందుకు వస్తున్నా.. నన్ను ఆదరించి మరొక్కసారి అసెంబ్లీకి పంపించండి.. ఇప్పటికంటే మరింత మెరుగైన అభివృద్ధి సాధిస్తా.. అని బీఆర్ఎస్ మెదక్ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రామాయంపేట మండలంలోని డీ.ధర్మారం, శివ్వాయపల్లి, సుతారిపల్లి, ఆర్.వెంకటాపూర్, అక్కన్నపేట, తొనిగండ్ల గ్రామాల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పర్యటించారు. మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ, ఆలింగనాలు, షేక్‌హ్యాండ్లు ఇస్తూ తనదైన శైలిలో వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో వందలాదిగా ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థికి డప్పుచప్పుళ్లు, బోనాల ఊరేగింపులతో ఘన స్వాగతం పలికారు.

ప్రతి మహిళలను పేరుపెట్టి పిలుస్తు బాగున్నావా అవ్వ, అక్క, తమ్ముడు, నాయనా అంటు సంతోషంగా పలుకరించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. రెండు పర్యాయాలుగా తనను రామాయంపేట, మెదక్ ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించారు. అదే ఆదరణతో మీరు గెలిపిస్తే మళ్లీ తాను గ్రామాలను మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు. కొంతమంది దశాబ్దం కింద కనిపించిన వారు స్వార్థం కోసం ఓట్ల అడిగేందుకు మళ్లీ వస్తున్నారన్నారు. వారి మాటలు వింటే మన రాష్ట్రం, మన గ్రామం అభివృద్ధి కాదన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన రామాయంపేట మండలాన్ని జీవితాంతం మర్చిపోనన్నారు. అకారణంగా బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదన్నారు. పదేండ్లుగా సీఎం కేసీఆర్ రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు, ఆసరా పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందిస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి డబ్బులకు టికెట్లు అమ్ముకోవడం, రైతులకు 3 గంటల కరెంటు సరిపోతుందని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు ఇవ్వద్దని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల అనంతరం అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ3వేల పింఛన్, రాష్ట్రంలోని 93 లక్షల మందికి కేసీఆర్ భరోసా పథకాన్ని రూ.5 లక్షల భీమా ఇస్తామన్నారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో నిజమైన కార్యకర్తలకు స్థానంలేదని, వలసవాదులను ప్రోత్సహించి, డబ్బులకు టికెట్లు అమ్ముకునే నీచమైన సంస్కృతి కాంగ్రెస్‌ది అన్నారు. డీ.ధర్మారం, అక్కన్నపేట గ్రామాల్లోని పలువురు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పార్టీల నాయకులు, బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రామాయంపేట ఎంపీపీ నార్సింపేట భిక్షపతి, వైస్ ఎంపీపీ మస్కుల స్రవంతి, పార్టీ మండల అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దిరాంరెడ్డి, సర్పంచ్‌లు బొడ్డు శంకర్, మల్లేశం, రాగి సంధ్య, జంగం నర్సవ్వ, పిట్ల రాణెమ్మ, పంబాల జ్యోతి, చంద్రకళ, శివప్రసాదరావు, సుభాష్‌రెడ్డి, మైలారం శ్యాములు, సురేశ్, రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, కార్యకర్తలు నరేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మానెగల్ల రామకిష్టయ్య, శ్రీకాంత్ సాగర్, దుర్గారెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని అమలుచేయాలి

- నవంబర్ 3న నోటిఫికేషన్, 10 వరకు నామినేషన్ల దాఖలు
- సీ విజల్ యాప్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ వ్యాస్





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మెదక్, సంగారెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులు రాజర్షి షా, శరత్, ఎస్పీలు రోహిణి ప్రియదర్శిని, రూపేశ్, అదనపు కలెక్టర్లు, తదితర జిల్లా అధికారులు

మెదక్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పొరపాట్లకు తావులేకుండా సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ వ్యాస్ సూచించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితేశ్ వ్యాస్ జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న వెలువడనుండగా, 10వ తేదీ వరకు నామిమేషన్లు దాఖలు చేసేందుకు గడువు అని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. అభ్యర్థులు సమర్పించే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆన్‌లైన్ యాప్‌లో నామినేషన్లను నమోదు చేయాలన్నారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలుచేయాలన్నారు. సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాన్ఫరెన్స్‌లో మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

### నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

#### మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన 6 ఫిర్యాదులు వచ్చిన 24 గంటల్లో పరిష్కరించామన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫామ్-6, 7, 8లను వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మశ్రీ, సీపీవో కృష్ణయ్య, డీఈవో రాధాకృష్ణ, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీటీవో చిన్నసాయిలు, ఏడీవో గోవింద్, నర్సాపూర్, మెదక్ ఆర్డీఓలు శ్రీనివాస్, అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఈఆర్వోలు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, పాల్గొన్నారు.

### సంగారెడ్డిలో..

అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందన్నారు. నవంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు ఆర్వో కార్యాలయంలో ఏర్పాట్లు చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణకు సమయపాలన పాటించాలన్నారు. వచ్చిన ప్రతి నామినేషన్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికీ తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలను అందించాలన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు, గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా, నిబంధనల మేరకు నిర్వహించాలని స్పష్టం చేశారు. కలెక్టర్ శరత్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాన్ఫరెన్స్‌లో ఎస్పీ రూపేశ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, రిటర్నింగ్, నోడల్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

### సోషల్ మీడియా సెల్ ఏర్పాటు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 30: సామాజిక మాధ్యమాల్లో ఎన్నికల అంశాల పర్యవేక్షణకు సోషల్ మీడియాసెల్ ఏర్పాటు చేసినట్టు సంగారెడ్డి ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా సోషల్ మీడియా సెల్ వాట్సాప్ నెంబర్ 8977485088 ఏర్పాటు చేశామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎన్నికలతో ముడిపడిన జిల్లాకు చెందిన అంశాలను పర్యవేక్షించేందుకు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఈ సెల్ 24 గంటలు పని చేస్తుందన్నారు. సోషల్ మీడియా సెల్ సిబ్బంది ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం తదితర సామాజిక మాధ్యామాల్లో వచ్చే ఎన్నికలకు సంబంధించిన అంశాలను నిత్యం పరిశీలిస్తారన్నారు. ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడినా, అసత్య వార్తలను ప్రచారం చేసినా, అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితర అంశాలపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.



ఏకే గంగాధరరావును ఆయన నివాసంలో కలిసిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్

- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్, అక్టోబర్30: అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ విజయం సాధిస్తానని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మెదక్ నియోజకవర్గంలోని టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ తిరుగులేని శక్తిగా మారిందన్నారు. ఇటీవలే బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఏకే గంగాధరరావును ఆయన నివాసంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మారెడ్డి సోమవారం మర్యాదరపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్‌లోకి రావడంపై సంతోషం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు. పూర్వపు రామాయంపేట, మెదక్ నియోజకవర్గంలో నాలుగు దశాబ్దాలు ప్రజాసేవలో మంచి పేరున్న సీనియర్ నాయకుడు ఏకే గంగాధరరావు బీఆర్ఎస్‌లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. సీనియర్ నాయకుల సలహాలు, సూచలనతో ముందు కెళ్తానన్నారు. ఎమ్మెల్యేతో పార్టీ మండల అధ్యక్షుడు రాజు, గవ్వలపల్లి ఉప సర్పంచ్ రామిరెడ్డి, ఏకే రమేశ్ చందర్ ఉన్నారు.

## ఆధారాల్లేని డబ్బు సీజ్

మెదక్ అర్బన్, అక్టోబర్ 30: మెదక్ జిల్లాలో వాహనాల విస్తృత తనిఖీల్లో భాగంగా హవేళీఘనపూర్ మండలంలోని పోచమ్మరాల్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం వాహనాల తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆధారాలు లేని డబ్బు రూ.1,02,000 సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు.

### బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన

జిన్నారం, అక్టోబర్ 30: మండలంలోని జంగంపేట, వావిలాల, ఖాజీపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. కారు గుర్తుకే ఓటేసి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ప్రజలను ఘంటాపథంగా తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జంగంపేట, వావిలాల, ఖాజీపల్లి గ్రామాల్లో సంగారెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, వెంకటేశంగౌడ్, జిల్లా యువ నాయకులు గూడెం విక్రమ్‌రెడ్డి, గూడెం సంతోశ్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ గంగు రమేశ్, సర్పంచ్‌లు చిట్ల సత్యనారాయణ, వెంకటయ్య, ఖదీర్, ఎంపీటీసీ ఆకుల భార్గవ్, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, పూజారి రాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు బాలమణి ఆంజనేయులు, గోవర్దన్‌రెడ్డి, నాయకులు సార నరేందర్, ఆకుల నవీన్‌కుమార్, గద్దె నర్సింహ, బత్తుల మహేశ్, శ్రీధర్‌గౌడ్, మహేశ్, నరేశ్, భీమ్‌రావు, సురేశ్, గణేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.



ఖాజీపల్లిలో బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్

### కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తాం

- మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్

నర్సాపూర్, అక్టోబర్ 30: తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లావ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని అడిషనల్ ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని మల్లన్న గుడి సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను అడిషనల్ ఎస్పీ మహేందర్ పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ సమయంలో ఆర్డీవో కార్యాలయం వద్ద చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్ల గురించి సిబ్బందికి సూచనలు చేశామన్నారు. వీరితో పాటు సీఐ షేక్ లాల్ మధార్, ఎస్సై శివకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.